


## టైర్ 2 నగరాలకూ ఐటీ సంస్థలు
### రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు

- టైర్-2 నగరాలపై దృష్టి
- ఐటీ టవర్లపై సమీక్ష
- మౌలిక వసతులపై ఆలోచన
- ఈ ఏడాది 65 జీసీసీలు
- 85 శాతం స్థలాలు భర్తీ
- రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు
- కొత్త జీసీసీ పాలసీ
- డేటా సెంటర్లకు భారీ పెట్టుబడులు
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు
- ఏఐతో తగ్గిన ఉపాధి అవకాశాలు




## బ్రిక్స్ సదస్సుకు ఢిల్లీ ముస్తాబు

- ప్రపంచ సంక్షేమంపై చర్చలు: మోదీ
- బ్రిక్స్ సదస్సుకు ఢిల్లీ సిద్ధం
- అతిథుల రాక ప్రారంభం
- ప్రపంచ నేతల పర్యటన
- సానుకూల చర్చలపై మోదీ
- ప్రపంచ సంక్షేమమే లక్ష్యం
- పలు అంశాలపై అర్థవంతమైన చర్చ
- సద్గుణవంతులతో కలిసి పనిచేయాలి
- దుర్గుణాలకు దూరంగా ఉండాలి
- నేడు ద్వైపాక్షిక చర్చలు
- శని, ఆదివారాల్లో శిఖరాగ్ర సదస్సు

## ఉగ్రవాదం ఎన్నో ప్రాణాలను బలిగొంటున్నది

- 9/11 దాడులకు పాతికేళ్లు.. మృతులకు మోదీ నివాళి
- అమెరికాలో జరిగిన భయానక ఉగ్రదాడులకు నేటితో 25 ఏళ్లు
- దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నివాళి
- సీమాంతర ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని వెల్లడి
- మారుతున్న ఉగ్రవాద ముప్పుపై ప్రధాని ఆందోళన
- ఉగ్రవాదంపై ప్రపంచ పోరాటానికి భారత్ మద్దతు
- 9/11 మెమోరియల్ మ్యూజియం సందర్శన నాటి చిత్రాలు షేర్
- 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది మృతి
- బాధిత కుటుంబాలకు ఐరాస ప్రగాఢ సానుభూతి

2


# ప్రజాక్షేత్రం

TGTEL/25/A2394

ప్రతి క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక: 84 | హైదరాబాద్ | శనివారం 12-09-2026 | పేజీలు: 08


## AMR గ్రూప్‌పై ఈడీ సోదాలు..?

- హైదరాబాద్‌లో AMR ప్రాంగణాల్లో ఈడీ తనిఖీలు
- కోల్‌కతా కేసుతో సోదాలకు లింకులు
- మేబ్యాక్, ఫెరారీ, లంబోర్ఘిని సహా 11 కార్లు
- 2022లోనూ AMRపై ఈడీ సోదాలు




## సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి

- 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్
- అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్న రాంచందర్ రావు
- సెప్టెంబర్ 7న దీపాలు వెలిగించి
- మోదీకి శుభాకాంక్షలు తెలపాలని పిలుపు




## కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతుల పరిస్థితి దయనీయం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు,
- విద్యుత్ సరఫరా దారుణంగా ఉందన్న పువ్వాడ
- ఎల్ నినోపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు
- రూపొందించుకోలేకపోయిందని విమర్శ
- రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన






## దేశానికే ఆదర్శం తెలంగాణ
# కులగణన మోడల్..

- కులగణనతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం
- దేశానికే ఆదర్శంగా తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే
- తెలంగాణ మోడల్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు
- సర్వే నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట
- బీసీల హక్కుల సాధనకు కులగణనే కీలకం
- సమగ్ర సర్వేతో సామాజిక వాస్తవాల వెలికితీత
- గతంలోనే సర్వేను అభినందించిన ప్రతిపక్షాలు
- బలహీన వర్గాల సంక్షేమానికి తెలంగాణ దిశానిర్దేశం

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ శాసనసభ వేదికగా బలహీన వర్గాల హక్కులు, కులగణన అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రాధాన్యతను స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాము అమలు చేసిన విధానాలు దేశానికే దిశానిర్దేశం చేస్తున్నాయని, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరాలంటే కులగణన అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు.

**దేశానికే దిశా నిర్దేశం చేసిన తెలంగాణ మోడల్**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని భట్టి విక్రమార్క అన్నారు. ఈ సర్వే నిర్వహణ తీరు, మిగతా 2 లో..


## 22ఏ అనేది పొరపాటు కాదు..
# దుర్మార్గం

- 22ఏ జాబితా వెనుక దురుద్దేశం: హరీశ్‌రావు
- భూ భారతి కాదు.. భూ హరతి అంటూ ఫైర్
- 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారంటూ ఆరోపణ
- రెవెన్యూ మంత్రిని కలిసినా పరిష్కారం లేదని విమర్శ
- హైడ్రా పేరుతో పేదల ఇళ్ల కూల్చివేత: హరీశ్‌రావు
- బడాబాబుల అక్రమ నిర్మాణాలపై చర్యలు ఏవని ప్రశ్న
- 22ఏ బాధితులకు అండగా బీఆర్ఎస్ ప్రత్యేక సమావేశం




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన మిగతా 2 లో..

# మాపై దాడి చేశారు



- మానవహక్కులను కూడా ఉల్లంఘించారు
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఢిల్లీలో విజయభారతిని కలిసిన మహిళా ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ వద్ద అవమానించారని ఆరోపణ
- జుట్టు పట్టుకుని లాగారని సబిత ఆరోపణ
- ఎమ్మెల్యేలను తోసేశారని వ్యాఖ్య
- పలువురికి గాయాలయ్యాయని వెల్లడి
- జగదీశ్‌రెడ్డికి ఆరోగ్య సమస్యలు
- మూడు రోజులుగా ఫిర్యాదులు చేస్తున్నామని వెల్లడి
- డీజీపీ కార్యాలయంలోనూ ఫిర్యాదు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**
అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు దిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ వద్ద తమకు జరిగిన అవమానం తీవ్రంగా బాధించిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ అరాచకం సృష్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇదంతా కుట్రలో భాగంగానే జరిగిందని తమకు అర్థమవుతోందన్నారు.మహిళా ఎమ్మెల్యేలను మిగతా 2 లో..

## భూకుంభకోణం బయట పెట్టినందుకే
# ఆ మంత్రి బర్తరఫ్

- కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- సామాన్యుల ఆస్తులు చిక్కుకున్నాయన్న వ్యాఖ్య
- సీఎం, మంత్రిపై భూదోపిడీ ఆరోపణలు
- 22ఏ భూములపై కీలక వ్యాఖ్యలు
- కోటి 16 లక్షల ఎకరాలకు చేరిందన్న కేటీఆర్
- కొండా సురేఖపై విమర్శలు
- భూ వివాదంతోనే బర్తరఫ్ చేశారని ఆరోపణ
- ఫ్యూచర్ సిటీపై భూదందా ఆరోపణ
- కొంగర్ కలాన్‌లో 100 ఎకరాలపై కన్నేశారని వ్యాఖ్య
- మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపుతున్నారని ఆరోపణ



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. కాంగ్రెస్ పాలనలో సామాన్యుల ఆస్తులు ఆ పార్టీ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గాంధీల పాలనలో గజానికో గజదొంగ తయారయ్యారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూదోపిడీకి మిగతా 2లో..

## ఆయుధాల చోరీ కేసులో
# కీలక పరిణామం

- మద్రాస్ రెజిమెంట్ ఆయుధాలు స్వాధీనం
- ఆయుధాల చోరీ కేసులో పురోగతి
- చోరీకి గురైన ఆయుధాలు స్వాధీనం
- మ్యాగజైన్స్, బుల్లెట్స్ లభ్యం
- బైనాక్యులర్ కూడా స్వాధీనం
- విశ్రాంత ఆర్మీ అధికారి అదుపులో
- మరో ఇద్దరిని విచారిస్తున్న పోలీసులు
- మహబూబ్‌నగర్‌లో ఆయుధాల గుర్తింపు
- టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్‌తో వెలుగులోకి
- ఎన్ఐఏ, ఆర్మీ ఇంటెలిజెన్స్ దర్యాప్తు
- అధికారిక వివరాలపై ఉత్కంఠ

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చోరీకి గురైన ఆయుధాలు, మ్యాగజైన్స్, బుల్లెట్స్, బైనాక్యులర్‌ను మిగతా 2లో..



# అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

- ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం
- అనలాగ్, నాన్ డెయిరీ, ఆర్టిఫిషియల్ పనీర్‌పై నిషేధం
- తయారీ నుంచి విక్రయం వరకు అన్ని దశల్లో ఆంక్షలు
- రాష్ట్రవ్యాప్తంగా నిషేధం అమలు
- సెప్టెంబర్ 10 నుంచి నిర్ణయం అమల్లోకి
- ఏడాది పాటు నిషేధం కొనసాగింపు
- తయారీ, ప్రాసెసింగ్‌పై ఆంక్షలు
- ప్యాకింగ్, నిల్వ, పంపిణీపై నిషేధం
- రవాణా, విక్రయాలపైనా ఆంక్షలు
- FSS Act-2006లోని సెక్షన్ 30(2)(a) కింద ఆదేశాలు



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ ప్రభుత్వం అనలాగ్, నాన్ డెయిరీ, ఆర్టిఫిషియల్ పనీర్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలో వీటి తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలపై ఏడాది పాటు నిషేధం విధించినట్లు టీజీ సేఫ్ వెల్లడించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది.
రాష్ట్రవ్యాప్తంగా ఈ నిషేధం అమల్లో ఉంటుందని టీజీ సేఫ్ పేర్కొంది. సెప్టెంబర్ 10 నుంచి మిగతా 2 లో..

# 22ఏ అనేది పొరపాటు కాదు.. దుర్మార్గం

**మొదటిపేజీ తరువాయి**

ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు.
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ కులగణన మోడల్..

**మొదటిపేజీ తరువాయి**

పారదర్శకతను పరిశీలిస్తే తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గతంలో ఈ సర్వే చేపట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సహా అందరూ సభలోనే ప్రభుత్వాన్ని, ఈ విధానాన్ని మనస్ఫూర్తిగా అభినందించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**దేశవ్యాప్త కులగణనకై కేంద్రంపై ఒత్తిడి**

కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా, కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే జాతీయ జనగణనలో తప్పనిసరిగా కులగణనను ఒక భాగంగా చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన పట్టుదలతో ఉందన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక సమతుల్యత సాధించాలంటే ఇది ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఇదే విజ్ఞప్తితో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల బృందం స్వయంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత పెద్దలకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని ఆయన సభకు వివరించారు.

**రాజకీయాలకు అతీతంగా ఏకమవ్వాలి**

కులగణన సరిగ్గా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను భట్టి విక్రమార్క తప్పుబట్టారు. తెలంగాణ సాధించిన ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, దేశవ్యాప్తంగా అమలు చేసేలా అందరం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కులాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**సామాజిక న్యాయమే అంతిమ లక్ష్యం**

సమాజంలో వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలకు తగిన ప్రాతినిధ్యం, న్యాయం అందాలంటే సరైన ప్రామాణిక డేటా అవసరమని, దానికి కులగణన ఒక్కటే సరైన మార్గమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్వల్ప రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి, బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చే ఈ బృహత్తర కార్యాన్ని అందరూ ముక్తకంఠంతో సమర్థించాలని కోరారు.

# సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.
అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.
మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

# AMR గ్రూప్‌పై ఈడీ సోదాలు..?

హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. AMR గ్రూప్‌కు సంబంధించిన ప్రాంగణాల్లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోల్‌కతాలో నమోదైన ఓ కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోల్‌కతా నుంచి వచ్చిన ప్రత్యేక ఈడీ బృందాలు హైదరాబాద్‌లోని AMRకు సంబంధించిన ఆస్తులు, కార్యాలయాలు, ఇతర ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, జార్ఖండ్, కోల్‌కతాలోనూ ఈడీ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**AMR యజమాని ఇంట్లో లగ్జరీ కార్ల కలకలం**

ఈ సోదాల్లో AMR యజమాని ఏ. మహేష్ రెడ్డి ఇంటి నుంచి భారీగా లగ్జరీ వాహనాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మొత్తం 11 ఖరీదైన కార్లను సీజ్ చేసినట్లు తెలుస్తోంది. వీటిలో అత్యంత ఖరీదైన ప్రీమియం కార్లు ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**మేబ్యాక్ నుంచి ఫెరారీ వరకు.. 11 కార్లు**

ఈడీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం అందుతున్న వాహనాల్లో మెర్సిడెస్‌మేబ్యాక్ S580, లెక్సస్ LX 500d, లంబోర్ఘిని, నిస్సాన్ GTR, ఫెరారీ 488 GTB, ఫెరారీ 812 కాంపిటిజియోన్ ఉన్నాయి. వీటితో పాటు లెక్సస్ LM350h AWD, టయోటా ఇన్నోవా క్రిస్టా ZX HEV, టయోటా ల్యాండ్ క్రూయిజర్ V8, టయోటా ల్యాండ్ క్రూయిజర్ ZX, BMW XIII M వాహనాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకే చోట మేబ్యాక్, లెక్సస్, లంబోర్ఘిని, నిస్సాన్, ఫెరారీ, టయోటా, బీఎండబ్ల్యూ వంటి బ్రాండ్లకు చెందిన ఖరీదైన వాహనాలు ఉండటం ఈ సోదాల్లో ఆసక్తికర అంశంగా మారింది. ముఖ్యంగా ఫెరారీకి చెందిన రెండు మోడళ్లు, లంబోర్ఘిని, నిస్సాన్ GTR, మేబ్యాక్ వంటి కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వస్తున్న సమాచారం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.

**SREI కేసుతో లింకులు ఉన్నాయా?**

ప్రస్తుతం జరుగుతున్న ఈడీ సోదాలు SREIకి సంబంధించిన కేసు దర్యాప్తుతో అనుసంధానమై ఉన్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కోల్‌కతా ఈడీ యూనిట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని AMRకు సంబంధించిన ప్రాంగణాల్లో ఈ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. సోదాల్లో లభించిన పత్రాలు, ఆస్తులు, వాహనాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

**2022లోనూ AMRపై ఈడీ సోదాలు**

AMRకు సంబంధించిన ప్రాంగణాల్లో ఈడీ సోదాలు జరగడం ఇదే తొలిసారి కాదని తెలుస్తోంది. 2022 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని AMR మైనింగ్ లిమిటెడ్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. అప్పట్లో జమ్మూకశ్మీర్‌లో 2010లో నమోదైన ఓ కేసు దర్యాప్తులో భాగంగా ఈ తనిఖీలు జరిగినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కమలాపురి కాలనీలో AMR మైనింగ్ కార్యాలయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీని ఏ. మహేష్ రెడ్డి ప్రమోట్ చేస్తున్నట్లు అప్పటి వివరాలు పేర్కొన్నాయి. ఆయన AMR ఇండియా, ఆస్కాట్ బిల్డర్స్ సహా పలుసంస్థలతోఅనుబంధంకలిగి ఉన్నట్లుసమాచారం.

# మాపై దాడి చేశారు



**మొదటిపేజీ తరువాయి**

రక్షించేందుకు తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రయత్నించారని తెలిపారు. ఎమ్మెల్యేలను తోసేయడంతో వారు కిందపడిపోయారని, ఆ తర్వాత వారిని కూడా తొక్కేశారని ఆరోపించారు. ఈ ఘటనలో పలువురు శాసనసభ్యులకు గాయాలయ్యాయని చెప్పారు.ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి బీపీ పెరిగి ఆరోగ్య సమస్యలు ఎదురయ్యాయని సబిత తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని మూడు రోజులుగా కోరుతున్నా స్పందన లేదని అన్నారు.
తమను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎవరి ఆదేశాలతో తమను అడ్డుకున్నారో చెప్పాలని అడుగుతున్నా సమాధానం రావడం లేదన్నారు. అసెంబ్లీలో తమ వాదన వినడానికి కూడా సిద్ధంగా లేరని ఆరోపించారు.
మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై డీజీపీ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేశామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అయినప్పటికీ ఎవరూ స్పందించలేదని అన్నారు. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బ్రిక్స్ సదస్సుకు ఢిల్లీ ముస్తాబు

- ప్రపంచ సంక్షేమంపై చర్చలు: మోదీ
- బ్రిక్స్ సదస్సుకు దిల్లీ సిద్ధం
- అతిథుల రాక ప్రారంభం
- ప్రపంచ నేతల పర్యటన
- సానుకూల చర్చలపై మోదీ
- ప్రపంచ సంక్షేమమే లక్ష్యం
- పలు అంశాలపై అర్థవంతమైన చర్చ
- సద్గుణవంతులతో కలిసి పనిచేయాలి
- దుర్గుణాలకు దూరంగా ఉండాలి
- నేడు ద్వైపాక్షిక చర్చలు
- శని, ఆదివారాల్లో శిఖరాగ్ర సదస్సు

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

బ్రిక్స్ సదస్సు కోసం దేశ రాజధాని దిల్లీ ముస్తాబైంది. ప్రపంచ దేశాల నేతలు భారత్‌కు రావడం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచ సంక్షేమాన్ని కాంక్షిస్తూ సదస్సులో సానుకూల, అర్థవంతమైన చర్చలు జరుగుతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు.
''రాబోయే రెండు మూడు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నేతలు బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌లో పర్యటించనున్నారు. ప్రపంచ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వివిధ అంశాలపై అర్థవంతమైన చర్చలు జరుగుతాయని నమ్ముతున్నా'' అని మోదీ పేర్కొన్నారు.
సద్గుణాలు కలిగిన వారితోనే మాట్లాడాలని, వారితో కలిసి పనిచేయాలని మోదీ సూచించారు. చర్చలు, స్నేహం కూడా అలాంటి వారితోనే ఉండాలని.. దుర్గుణాలు కలిగినవారికి దూరంగా ఉండాలని తన పోస్టులో పేర్కొన్నారు.
శని, ఆదివారాల్లో దిల్లీలో బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. సదస్సుకు భారత్‌కు రానున్న పలువురు దేశాధినేతలతో మోదీ నేడు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు.




# ఉగ్రవాదం ఎన్నో ప్రాణాలను బలిగొంటున్నది

- 9/11 దాడులకు పాతికేళ్లు.. మృతులకు మోదీ నివాళి
- అమెరికాలో జరిగిన భయానక ఉగ్రదాడులకు నేటితో 25 ఏళ్లు
- దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నివాళి
- సీమాంతర ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని వెల్లడి
- మారుతున్న ఉగ్రవాద ముప్పుపై ప్రధాని ఆందోళన
- ఉగ్రవాదంపై ప్రపంచ పోరాటానికి భారత్ మద్దతు
- 9/11 మెమోరియల్ మ్యూజియం సందర్శన నాటి చిత్రాలు షేర్
- 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది మృతి
- బాధిత కుటుంబాలకు ఐరాస ప్రగాఢ సానుభూతి
- ఉగ్రవాద రహిత భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న జరిగిన 9/11 ఉగ్రదాడులకు పాతికేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనేక దశాబ్దాలుగా పోరాడుతోందని పేర్కొన్నారు.
''ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం లెక్కలేనన్ని ప్రాణాలను బలిగొంది. సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనేక దశాబ్దాలుగా పోరాడుతోంది. ఉగ్రవాద ముప్పు అనేక రకాలుగా మారుతోంది. ఆ మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతోన్న అన్ని ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతిస్తోంది'' అని మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. 2014లో న్యూయార్క్‌లోని 9/11 మెమోరియల్ మ్యూజియాన్ని సందర్శించినప్పటి చిత్రాలను కూడా ప్రధాని పంచుకున్నారు.

**ఏం జరిగిందంటే..**

2001 సెప్టెంబర్ 11న అల్‌ఖైదా ఉగ్రవాదులు నాలుగు ప్రయాణికుల విమానాలను హైజాక్ చేసి అమెరికాపై దాడులకు పాల్పడ్డారు. వీటిలో రెండు విమానాలు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ జంట టవర్లను ఢీకొన్నాయి. మరో విమానం వాషింగ్టన్‌లోని పెంటగాన్‌ను ఢీకొట్టింది. నాలుగో విమానం పెన్సిల్వేనియాలో కూలిపోయింది.
ఈ దాడుల్లో అమెరికాతో పాటు 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాద ముప్పుపై తీవ్ర చర్చకు దారితీసింది.

**ఐరాస నివాళి**

9/11 దాడుల 25వ వార్షికోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి కూడా బాధితులకు నివాళులర్పించింది. అమెరికాతో పాటు 90కి పైగా దేశాలకు చెందిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. దాడుల ప్రభావానికి గురైన వారందరికీ సంఘీభావంగా నిలుస్తున్నట్లు పేర్కొంది.బాధితులకు నివాళులర్పించడంతో పాటు ఉగ్రవాద రహిత భవిష్యత్తును నిర్మించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసి పనిచేయాలని ఐరాస పిలుపునిచ్చింది.

# భూకుంభకోణం బయట పెట్టినందుకే ఆ మంత్రి బర్తరఫ్

**మొదటిపేజీ తరువాయి**



పాల్పడుతున్నారని ఆరోపించారు.
బీఆర్ఎస్ హయాంలో 22ఏ కింద నిషేధిత జాబితాలో 16 లక్షల ఎకరాలు మాత్రమే ఉండేవని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ భూముల విస్తీర్ణం కోటి 16 లక్షల ఎకరాలకు చేరుకుందని వెల్లడించారు. భూముల వివాదంతోనే మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని విమర్శించారు.
సీఎం రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో భూదందాకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. కొంగర్ కలాన్‌లోని 100 ఎకరాలపై కూడా సీఎం కన్నుపడిందని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్ల రూపాయల స్కామ్‌కు సీఎం తెరలేపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిపై కన్నేయడం సరికాదని విమర్శించారు.

# టైర్ 2 నగరాలకూ ఐటీ సంస్థలు రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు

- టైర్-2 నగరాలపై దృష్టి
- ఐటీ టవర్లపై సమీక్ష
- మౌలిక వసతులపై ఆలోచన
- ఈ ఏడాది 65 జీసీసీలు
- 85 శాతం స్థలాలు భర్తీ
- రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు
- కొత్త జీసీసీ పాలసీ
- డేటా సెంటర్లకు భారీ పెట్టుబడులు
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు
- ఏఐతో తగ్గిన ఉపాధి అవకాశాలు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

టైర్2 నగరాల్లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఐదో రోజు ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.
టైర్2 నగరాల్లోని ఐటీ టవర్లలో సంస్థలు ఏర్పాటుకు ముందుకు రావడం లేదని మంత్రి తెలిపారు. జిల్లాల్లోని ఐటీ టవర్ల సమీపంలో మౌలిక వసతులను మెరుగుపర్చడంపై ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.ఈ ఏడాది 65 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను (జీసీసీ) తీసుకొచ్చామని శ్రీధర్‌బాబు చెప్పారు. ఐటీ టవర్లలోని రెంటల్ స్పేస్‌లో 85 శాతం జీసీసీలతో నిండిపోయిందన్నారు. జీసీసీల రాకతో వచ్చే రెండేళ్లలో లక్ష కొత్త ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కొత్త జీసీసీ పాలసీ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.70 వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని వెల్లడించారు.
డేటా సెంటర్ల ఏర్పాటుతో ప్రయోజనాలతో పాటు కొన్ని అనర్థాలు కూడా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరిగిన తర్వాత ఉపాధి కల్పన తక్కువగా ఉంటోందని శ్రీధర్‌బాబు వివరించారు.

# ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం

**మొదటిపేజీ తరువాయి**

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఆర్మీ విశ్రాంత అధికారితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.
ఆయుధాల చోరీ ఘటనపై బొల్లారం, మల్కాజిగిరి పోలీసులు, ఎన్ఐఏ, ఆర్మీ ఇంటెలిజెన్స్ అధికారులు గత కొన్ని రోజులుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మహబూబ్‌నగర్‌లోని ఓ ఆర్మీ విశ్రాంత అధికారి నివాసంలో నిన్న రాత్రి సోదాలు నిర్వహించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా చోరీకి గురైన ఆయుధాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.
మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలను భద్రపరిచే ప్రాంతాన్ని 'కోటె'గా పిలుస్తారు. అక్కడ బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్‌ఛార్జితో పాటు బుల్లెట్లు జారీ చేసే అమ్యునిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఉంటారు. వీరిద్దరి సహకారంతోనే విశ్రాంత ఆర్మీ అధికారి వీలు చిక్కినప్పుడల్లా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చోరీ చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నట్టు సమాచారం.
అయితే ఈ అంశంపై పోలీసులు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. మల్కాజిగిరి సీపీ ఆర్మీ అధికారులతో కలిసి ఇవాళ సాయంత్రం లేదా రేపు మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

**మొదటిపేజీ తరువాయి**

నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. పనీర్ పేరుతో నాన్ డెయిరీ లేదా కృత్రిమ పదార్థాలతో తయారు చేసే ఉత్పత్తులపై ఈ ఆంక్షలు వర్తించనున్నాయి.
ఇటీవల తెలంగాణలో పనీర్, డెయిరీ ఉత్పత్తుల తయారీ కేంద్రాలపై టీజీ సేఫ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. 14 యూనిట్లలో తనిఖీలు చేపట్టి 21 నమూనాలను సేకరించింది. కొన్ని కేంద్రాల్లో అనలాగ్ పనీర్ తయారీకి లూజ్ పామ్ ఆయిల్, గ్లిసరాల్ మోనోస్టియరేట్ వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.
ఈ నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు అనలాగ్ పనీర్‌పై నిషేధం విధించాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్2006లోని సెక్షన్ 30(2)(a) ప్రకారం ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఒక ఆహార పదార్థం తయారీ, నిల్వ, పంపిణీ లేదా విక్రయాలను రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠంగా ఏడాది వరకు నిషేధించే అధికారం ఉంది.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతుల పరిస్థితి దయనీయం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, విద్యుత్ సరఫరా దారుణంగా ఉందన్న పువ్వాడ
- ఎల్ నినోపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోలేక పోయిందని విమర్శ
- రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేక రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం కష్టపడి పండించిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన నీటిని, నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.
ఈ ఏడు ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందుగానే వాతావరణ శాఖ సంకేతాలు ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడంలో విఫలమైందని పువ్వాడ మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ నిర్ణయాల వల్లే క్షేత్రస్థాయిలో పంట పొలాలు ఎండిపోయే తీవ్రమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ఎద్దడి, విద్యుత్ కోతల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, బాధితుల తరఫున పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు.
ప్రభుత్వ ఉదాసీనత కారణంగా జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వెంటనే స్పందించి అధికారులు క్షేత్రస్థాయిలో ఎండిపోతున్న పంటలను స్వయంగా పరిశీలించాలని, అత్యవసర ప్రాతిపదికన సాగునీరు, అరకొర కోతలు లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## ఉపాధ్యాయ రత్న అవార్డు 2026 అందుకున్న నీలం గణేశ్

**వలిగొండ,సెప్టెంబర్ 11(ప్రజాక్షేత్రం):**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు నీలం గణేష్ తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ రత్న అవార్డు 2026 అవార్డును అందుకున్నారు. శుక్రవారం సుందరయ్య కళానిలయం హైదరాబాదులో నిర్వహించిన జగతి ఆర్ట్స్ ఐదవ వార్షికోత్సవంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే మహోన్నత బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అవార్డు అందుకున్న గణేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుంది

- **లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కును అందించిన పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి**

**జహీరాబాద్,సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

నిరుపేదలకు మెరుగైన వైద్యం కోసం రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని అనారోగ్యానికి గురైన వ్యక్తులు కిలా రేషన్ కార్డు కలిగి ఉంటే చాలు రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన వైద్యం సదుపాయల కోసం కృషి చేస్తుందని, ఎవరైనా మెరుగైన వైద్యం కోసం సొంత నిధులు పెట్టుకొని చికిత్స చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో చెక్కులను అందిస్తుందని పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ముగ్గురు లబ్దిదారులకు స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ చొరవతో మంజూరైనా చెక్కులను అయన ఆదేశాల మేరకు శుక్లవర్ధన్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఎంపీ సురేష్ షేట్కార్, పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆక్యుప్రెషర్ సేవలకు కుంచవరం విజయలక్ష్మికి 'పద్మ చక్ర' జాతీయ పురస్కారం

**హైదరాబాద్, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

ఆక్యుప్రెషర్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న కుంచవరం విజయలక్ష్మికి ప్రతిష్ఠాత్మక 'పద్మ చక్ర' నేషనల్ పురస్కారం లభించింది. జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

ఆక్యుప్రెషర్ విధానం ద్వారా ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలు అందిస్తూ, ఈ రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా విజయలక్ష్మిని జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆమె చేస్తున్న కృషిని పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి జాతీయ స్థాయి పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కార్యక్రమంలో జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వేణుగోపాలాచారి, సినీ నటుడు బాబుమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మిని వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆక్యుప్రెషర్ రంగంలో ఆమె అందిస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు.




## రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- **ఎస్సై శేఖర్ గౌడ్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు నిబంధనలను విధిగా పాటించాలని మొయినాబాద్ ఎస్సై శేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. మండల పరిధిలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడి వద్ద తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ , పొల్యూషన్ సర్టిఫికెట్ ఉండాలని తేల్చిచెప్పారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. నిబంధనలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు రేషన్ కార్డులు

- **తట్టేపల్లిలో డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ**
- **అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
- **పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్ రెడ్డి**

**పెద్దేముల్, సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం)**

డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందనున్నాయని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ పంచాయతీలో అర్హులైన పేద ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రజలు డిజిటల్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు పారదర్శకంగా,వేగంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,తట్టేపల్లి గ్రామ సర్పంచ్ నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ ప్రకాశ్, వార్డు సభ్యులు ముబారక్, సలీం, సక్రిబాయి, అనిల్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండాపురం గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,యువ నాయకులు తట్టేపల్లి కే.నర్సింహులు, బండమీదిపల్లి జగన్, సాబేర్, జాదవ్ ప్రేమ్ సింగ్, ఉడువాల రాములు, బోయినీ కిష్టప్ప,సోహెల్, తీగల, చంద్రశేఖర్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,సెప్టెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ గురువారం రోజు అసెంబ్లీ అవరణలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వలిగొండ మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి సామ రాంరెడ్డి సీనియర్ నాయకులు కాసుల వెంకన్న లు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహారాష్ట్ర డీజేలు వద్దు తెలంగాణ డీజేలు ముద్దు.. ఎస్ఐ సుప్రియ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజా-క్షేత్రం)**

భైంసా మండలం దేగాం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని భైంసా రూరల్ ఎస్ఐ సుప్రియ సూచించారు. దేగాం గ్రామంలో గణేష్ మండపాల నిర్వాహకులు, యువతకు మహారాష్ట్ర డీజే సౌండ్ల వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే సౌండ్లను పరిమితికి మించి వినియోగించకుండా, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.
గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సుప్రియ పేర్కొన్నారు. ప్రతి గణేష్ మండపం వద్ద కనీసం ఐదుగురు బాధ్యత తీసుకుని, ఉత్సవాల నిర్వహణతో పాటు నిమజ్జనం వరకు ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. మండపాల వద్ద భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, యువతను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు.
గణేష్ నిమజ్జనం సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి వివాదాలకు, ఘర్షణలకు అవకాశం లేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీజే సౌండ్ల విషయంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు.



## ఎత్తోండ క్యాంపులో స్కూల్ పిల్లలకు యూనిఫాంల పంపిణీ

- **యూనిఫాంలు పంపిణీ చేసిన సర్పంచ్ గైని వీరమణి**

**కోటగిరి సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని ఎత్తొండ క్యాంపు గ్రామ పంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న యూనిఫాంలను సర్పంచ్ గైని వీరమణి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గైని వీరమణి మాట్లాడుతూ... పేద ప్రజల పిల్లలు చదువులో రాణించేలా ప్రేరేపించేందుకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్ళ విద్యార్థులు కనిపించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారికి ఉచితంగా యూనిఫామ్ లను అందజేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం పేద పిల్లల విద్య కోసం చేస్తున్న సహకారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు కాకుండా ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ప్రభుత్వ బడుల్లో క్వాలిఫైడ్ టీచర్స్ విద్యను బోధిస్తున్నారని ప్రభుత్వం తరఫున విద్యార్థులకు కావలసిన నోటుబుక్స్, యూనిఫామ్లు, షూస్,తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. కావున ప్రతి విద్యార్థి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీ ఉదయ్ భాస్కర్, స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గణేష్ ఉత్సవాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

- **శాంతిభద్రతల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి, ఆర్డీఓ కర్ర అనిత**

**తాండూరు, సెప్టెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

వినాయక చవితి, నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తాండూరు ఆర్డీఓ కర్ర అనిత అన్నారు, శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఫీజ్ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఉత్సవాల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన మార్గాలు, విద్యుత్, పారిశుధ్యం, తాగునీరు పైన శ్రద్ధ చూపాలి అన్నారు,
గణేష్ మండపాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన మార్గాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు సామరస్యపూర్వకంగా జరిగేలా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్‌రెడ్డి, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూర్ తాసిల్దార్ తారా సింగ్, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# వనపర్తిపై మూడో కన్ను

- **2,221 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా**
- **నేరాల నియంత్రణకు సాంకేతికత..**
- **దాతలకు ఎస్పీ సన్మానం**

**వనపర్తి, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సాంకేతిక నిఘా వ్యవస్థను పోలీసులు మరింత బలోపేతం చేశారు.
జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,221 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు.
తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ సునితారెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన 412 కెమెరాలతోపాటు మరమ్మతులు పూర్తిచేసిన పాత కెమెరాలను కలిపి శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో నిఘా వ్యవస్థను ఎస్పీ ప్రారంభించారు.

**ప్రధాన కూడళ్లు.. గ్రామాలపైనా నిఘా**

జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, కీలక ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడంతో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించే అవకాశం ఏర్పడింది. చోరీలు, రోడ్డు ప్రమాదాలు, గొడవలు, ఇతర నేర ఘటనలకు సంబంధించిన దృశ్యాలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా ఉపయోగపడనున్నాయి.




**నేరస్తుల కదలికలపై నిఘా**

సీసీ కెమెరాల ద్వారా నేరం జరిగిన సమయంలోనే కాకుండా, నేరానికి ముందు అనుమానాస్పద కదలికలను గుర్తించే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే దృశ్యాలను పరిశీలించి నిందితులను గుర్తించడం, వారి కదలికలను పసిగట్టడం, వాహనాలను గుర్తించడం ద్వారా కేసుల దర్యాప్తును వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు.

**'స్మార్ట్ పోలీసింగ్–సేఫ్ వనపర్తి'**

ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఎస్పీ సునితారెడ్డి తెలిపారు. పోలీసులతోపాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే నేరాలను సమర్థంగా అరికట్టగలమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ 'స్మార్ట్ పోలీసింగ్-సేఫ్ వనపర్తి' లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. జిల్లాలోని మరిన్ని ప్రాంతాలను సీసీ కెమెరాల పరిధిలోకి తీసుకొచ్చేందుకు దశలవారీగా చర్యలు చేపడతామన్నారు.




**దాతలకు అభినందనలు**

సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన దాతలు, వ్యాపారవేత్తలు, సంస్థల ప్రతినిధులు, ప్రజలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని సూచించారు. సొంత నిధులతో కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎస్పీ శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రతి గ్రామం, పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- **బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపూరం శశిపాల్**

**చేవెళ్ల/మొయినాబాద్, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతుకల పై అక్రమ అరెస్టులకు పాల్పడితే ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపూరం శశిపాల్ స్పష్టం చేశారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డంపెట్టుకుని నిర్బంధాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తారనే భయంతో తెల్లవారుజామునే తనను అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత ధోరణికి నిదర్శనమని శశిపాల్ ధ్వజమెత్తారు. ఎన్ని అరెస్టులు చేసినా విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై బీఆర్ఎస్వీ పోరాటం ఆగదని, ప్రజా సమస్యల పై ప్రభుత్వంపై పోరుబాట కొనసాగిస్తామని ఆయన తేల్చిచెప్పారు.




# ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- **మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

ప్రభుత్వం విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డులోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిత్యావసర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి భవిష్యత్ ను రూపకల్పన చేసుకోవాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్ , కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్,కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# మధు యాస్కి నియామకం పట్ల హార్షం వ్యక్తం చేసిని అనుచరులు

**నిజాంబాద్ జిల్లా బోధన్, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

నియోజకవర్గంలోని మధు ఎస్కే గౌడ్ నియామకం పట్ల అనుచరులు హర్షం వ్యక్తం చేశారు ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక
సేవలు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధు యాస్కి గౌడ్ అనుచరులు అభినందనలు తెలిపారు ఆల్ ఇండియా ప్రొఫెసనల్ కాంగ్రెస్ చైర్ పర్సన్ గా మన జిల్లా కు రెండు సార్లు ఎంపీగా చేసిన ప్రస్తుత మాజీ ఎంపీ మరియు టిపిసిసి ప్రచార కమిటీ అధ్యక్షులు మధు యాస్కి గారిని కాంగ్రెస్ హై కమాండ్ నియమించడంతో మధు యాస్కి అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఏఐసిసి లోని వివిధ విభాగాల్లో అత్యంత కీలకం ఇట్టి పదవిని కోసం మధు యాస్కిని నియామంచడం చాలా మంచి నిర్ణయం అని నిజామాబాద్ జిల్లా మధు యాస్కి ప్రధాన అనుచరుడు అయినా దియావత్ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.





# బాలిక పట్ల అసభ్య ప్రవర్తన.. పోక్సో కేసు


- **నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**యాలాల, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై యాలాల పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాలాల ఠాణా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక కళాశాలకు వెళ్తున్న సమయంలో మారేపల్లి తండాకు చెందిన పీర్యానాయక్ (35) ఆమెను వెంటపడుతూ సైగలు చేస్తూ, ఫోన్‌కు కాల్స్ చేస్తూ ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.






# ఉప సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

- **ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**
- **ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ కు జిల్లా ఉపసర్పంచుల సంఘం వినతి**
- **ఉప సర్పంచుల అధికారాలు(చెక్ పవర్),పదవికి సంబంధించి వస్తున్న పుకార్లను నివృత్తి చేసి, ప్రస్తుత విధానాన్ని యథావిధిగా కొనసాగించాలి**
- **పెద్దేముల్ మండల ఉపసర్పంచల సంఘం అధ్యక్షుడు డివై ప్రసాద్**

**పెద్దేముల్,సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం)**

గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి,వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని పెద్దేముల్ మండల ఉపసర్పంచల సంఘం అధ్యక్షుడు డివై ప్రసాద్ కోరారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉప్పరి నందిని నరేందర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించి తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పెద్దేముల్ మండల ఉపసర్పంచల సంఘం అధ్యక్షుడు డివై ప్రసాద్ మాట్లాడుతూ......
గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని,వారి అధికారాలు(చెక్ పవర్),విధులకు సంబంధించి వస్తున్న పుకార్లకు తెరదించి ప్రస్తుతం ఉన్న విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఉప సర్పంచుల పదవీకాలానికి సంబంధించి ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాలపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉప సర్పంచుల అధికారాలు(చెక్ పవర్),పదవికి సంబంధించి వస్తున్న పుకార్లను నివృత్తి చేసి, ప్రస్తుత విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పరంగా ఉప సర్పంచుల సేవలను గుర్తించి నెలకు రూ.5 వేల గౌరవ వేతనం అందించాలని,గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపన, శిలాఫలకాలపై ఉప సర్పంచుల పేర్లను కూడా పొందుపరచాలని కోరారు.గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి తీర్మానంపై సర్పంచ్,పంచాయతీ కార్యదర్శితో పాటు ఉప సర్పంచు సంతకం తప్పనిసరి చేసేలా చర్యలు తీసుకోవాలి కోరారు.మండల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఉప సర్పంచులకు కూడా అందించాలని, మండల స్థాయి అభివృద్ధి సమావేశాలకు ఉప సర్పంచులను సైతం ఆహ్వానించి, గ్రామాల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంచాలని అన్నారు.తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, తద్వారా ఉప సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డివై ప్రసాద్ కోరారు.గ్రామస్థాయిలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఉప్పరి నందిని నరేందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు,జిల్లా ఉప అధ్యక్షులు లక్ష్మీకాంత్ ,పెద్దేముల్ మండల ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి , ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు హీరాసింగ్,రాంరెడ్డి,లక్ష్మప్ప, నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేటి రుక్కమ్మ నర్సిరెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**భువనగిరి, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**

స్థానిక ఎలిమినేటి రుక్మమ్మ నర్సా రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, భువనగిరిలో ఈరోజు నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సుమయ్య తబస్సుం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు.
కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీ సురేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.
అనంతరం వివిధ క్రీడా పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమతి సుమయ్య తబస్సుం , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్లు CSNR (B) ప్రభుత్వ జూనియర్ కళాశాల, భువనగిరి ప్రిన్సిపాల్ శ్రీమతి ఆనందిని , కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# వృక్షాలతోనే మానవ జాతి మనుగడ సాధ్యం..

- **వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సౌబగ్య సేవా సంకల్ప సిద్ద వెంకట సూర్య ప్రకాష్ రావు పుట్టినరోజున**
- **వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటిన సభ్యులు..**

**మక్తల్ ప్రతినిధి 11( ప్రజాక్షేత్రం )**

మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ (అంతర్జాతీయ అధ్యక్షులు ) సౌభాగ్య సేవాసంకల్ప కే సి జి ఎఫ్ శిద్దా వెంకట సూర్య ప్రకాష్‌రావు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల మొక్కలు నాటినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరిక్రిష్ణ తెలిపారు.
తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, అనంతరం స్థానిక మక్తల్ పట్టణం ప్లే గ్రౌండ్ ఎంపీపీఎస్ పాఠశాల, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం , వాసవి మాత దేవాలయం వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ కల్వ శ్రీనివాస్, సంఘ పెద్దలు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రతి క్లబ్బు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెట్టుకున్నాయని, అందులో భాగంగా మక్తల్ పట్టణంలో మొక్కలు నాటడం జరిగిందని, డోనర్లు వైశ్యులు ఉంటారని సేవా మాత్రం అన్ని వర్గాల ప్రజలకు బీదవారికి మా వాసవి క్లబ్ తరపున చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, చెట్లుగా మారే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ కల్వ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మనసాని వెంకటేష్,వాసవి సభ్యులు తాలంపల్లి రవికుమార్, ఎంఈఓ అమిరుద్దీన్, కార్యదర్శి ఆంజనేయులు,ఎమ్మార్సీ కోఆర్డినేటర్ గౌడంపల్లి శ్రీనివాస్, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**తాండూర్, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

తాండూర్ మండలం మిట్టబాస్‌పల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస భజన సమాప్తి కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్‌తో పాటు మండల నాయకులు ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ ఇస్మాయిల్, జగదీష్‌తో పాటు గ్రామస్థులు మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, నాయకులను ఘనంగా సన్మానించారు. శ్రావణ మాస భజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు.
కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామచంద్రారెడ్డి, ఇస్మాయిల్, మండల పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్, చిట్టిఘనపూర్ సర్పంచ్ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పొలాల అమావాస్యకు పోటెత్తిన భక్తులు

**భువనగిరి, సెప్టెంబర్ 11 (ప్రజా క్షేత్రం):**

హనుమాన్ వాడ పోచమ్మ తల్లి దేవాలయంలో పొలాల అమావాస్య వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు.
పండగ సందర్భంగా అమ్మవారిని పూలతో, ప్రత్యేక అలంకరణలతో దివ్యంగా తీర్చిదిద్దారు.
ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల జయ జయధ్వానాలతో మార్మోగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు, బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.
వంశాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ఈ రోజున పోచమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు, కుక్కతో సోమయ్య కొలుపుల వివేకానంద నీల శ్రీనివాస్ ఎర్రం శ్రీనివాస్ ఇండ్ల కృష్ణ తుపాకుల సురేష్ దర్శనాలు వేగంగా జరిగేలా మరియు క్యూ లైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



# గణేష్ మండపాల వద్ద భద్రతా నియమాలు తప్పనిసరి

- **మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలు తప్పక పాటించాలి: ఎస్ఐ మేడ ప్రసాద్**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 11 (ప్రజా క్షేత్రం):**

రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, మండల సర్పంచులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండపాల ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత తదితర అంశాలపై ఎస్ఐ మేడ ప్రసాద్ పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగానే ఆన్‌లైన్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసుకుని, సంబంధిత అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఎస్ఐ సూచించారు. ఇందుకోసం తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో మండప వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అలాగే మండపాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని సూచించారు.మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు.మండపాల వద్ద, అలాగే గణేష్ నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజేలను వినియోగించరాదని స్పష్టం చేశారు.ప్రతి గణేష్ మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీటి వసతి లేదా ఫైర్ ఎక్స్టింగ్విషర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్ విషయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని ఎస్ఐ మేడ ప్రసాద్ స్పష్టం చేశారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా, వివాదాలకు లేదా ఉద్రిక్తతలకు దారితీసేలా ఉండే పాటలు, నినాదాలను పూర్తిగా నివారించాలని సూచించారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులు, మండపాల నిర్వాహకులు, ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని ఎస్ఐ కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఉత్సవాలు విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ మేడ ప్రసాద్ కోరారు.

# మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజా-క్షేత్రం)**



భైంసా మండలం మహాగాం ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో మట్టి గణపతి ప్రతిమల తయారీ, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు ప్రత్యేకంగా వివరించారు.
ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ. మట్టితో తయారు చేసే వినాయక ప్రతిమలు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. మట్టి వినాయకుల ప్రాముఖ్యత, వివిధ ఆకృతులు, గణపతి ప్రతిమల తయారీ విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో మట్టి వినాయక ప్రతిమలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
అదేవిధంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, పర్యావరణానికి కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక ప్రతిమలను వినియోగించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
అనంతరం విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారీపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తూ వివిధ రకాల గణపతి ప్రతిమలను స్వయంగా తయారు చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహనతో పాటు మట్టి వినాయకులపై ఆసక్తి పెరిగింది.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఎస్ సి బ్యాచ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 11(ప్రజా క్షేత్రం):**




యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గనం యాదగిరి అకాల మరణం చెందారు. వారి ఎస్ ఎస్ సి బ్యాచ్ 20052006 సంవత్సరానికి చెందిన విద్యార్థులు యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 15000 రూపాయలు వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ మిత్రుడు తమతో గడిపిన క్షణాలను నెమరు వేసుకుంటూ బాదసప్త హృదయాలతో ఘనం యాదగిరి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి మనోధైర్యంగా ఉండాలని తమ మిత్రుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జంగయ్య, గనం జంగయ్య, రాచకొండ యాదగిరి, బాలగోని వెంకటేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంభానికి ఆర్థిక సాయం అందజేసిన వాకిటి

**వలిగొండ, సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల సీనియర్ రిపోర్టర్ ఆలకుంట్ల కృష్ణ మాతృమూర్తి ఆలకుంట్ల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, బొడ్డు వెంకటరమణ రెడ్డి, వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ కల్కూరి చంద్రయ్య, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గంజి అశోక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెవ్వ మధు ముదిరాజ్, వార్డు సభ్యులు ఉక్కుర్తి పద్మ నరసింహ, నిమ్మల వెంకటయ్య, పోలేపల్లి ప్రభాకర్, మారబోయిన మత్స్యగిరి, గంగదారి అశోక్,ఉకుర్తి శీను, బోదాసు దుర్గయ్య, పిట్టల వెంకన్న, ఆలకుంట్ల రాములు, బూడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి

- **కేటీఆర్, హరీష్ రావు డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి**
- **కెసిఆర్ గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు**
- **కోటగిరి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్**
- **కోటగిరి లో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**కోటగిరి సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగు కోసం ఆలోచించే నాయకుడు అయితే కేసీఆర్ శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో ఇటీవల శాసనసభ సమావేశాల నేపథ్యంలో ప్రాంగణంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించిన పాపాన కెసిఆర్ పోలేదని అన్నారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తిగా రుణమాఫీ చేయలేకపోయారని కెసిఆర్ పై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, డ్వాక్రా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఇచ్చి నెలకు 70 వేల రూపాయల ఆదాయం వచ్చేలా చేశారని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తున్నారని, 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నట్లు తెలిపారు,. తెలంగాణ ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటున్న కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు రావడంలేదని ఆయనకు ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీకి వచ్చే ప్రజా సమస్యలపై పోరాడాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్న కేటీఆర్ హరీష్ రావు లను ప్రజలు గమనిస్తున్నారని వారు తమ డైవర్షన్ పాలిటిక్స్ ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. లేదంటే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి బి ఆర్ ఎస్ నాయకులకు బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్ పదవులు అత్యున్నత స్థానంలో ఉన్నవని ఆ పదవులకు గౌరవం ఇవ్వకుండా మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్, కొత్తపల్లి సర్పంచ్ గంగారాం, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, ఏఎంసీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, బాన్సువాడ నియోజకవర్గ మాల సంఘం అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న, కాంగ్రెస్ నాయకులు తయ్యబ్, సూర్యకాంత్, ఖాదర్, వహీద్, హైమద్, ఎడ్డెడి శంకర్, పీర్య నాయక్, కూచి సాయిబాబు, మూడు విజయ్, కొత్తపల్లి సుదర్శన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



# మండపాల వద్ద భగవద్గీత, భజన కార్యక్రమాలు నిర్వహించాలి

- **ప్రతి మండపం వద్ద గోమాత పూజ చేపట్టాలి: ముత్తవరపు రాజశేఖర్**

**బూర్గంపహాడ్, సెప్టెంబరు 11 (ప్రజా క్షేత్రం):**

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, హిందూ ధర్మ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించాలని పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ పిలుపునిచ్చారు. బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్న భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.వినాయక మండపాల వద్ద కేవలం వినోద కార్యక్రమాలకే పరిమితం కాకుండా భగవద్గీత పారాయణం, భక్తి పాటలు, భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారులు, యువతలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచే విధంగా మండపాల వద్ద భరతనాట్యం, కూచిపూడి వంటి సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతి మండపం వద్ద గోమాత పూజ నిర్వహించాలని సూచించారు. గోవు ప్రాముఖ్యత, గో సంరక్షణ, హిందూ ధర్మంలోని గోమాతకు ఉన్న విశిష్టతను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.వినాయక విగ్రహాల ఏర్పాటులో మట్టి ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మండపాల వద్ద భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించవచ్చని, అయితే వినాయకుడు మండపంలో ఉన్న సమయంలోనే భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ప్రస్తుత తరంతో పాటు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచే విధంగా వినాయక ఉత్సవాలను నిర్వహించాలని రాజశేఖర్ కోరారు. పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో ధార్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్‌లో కూడా మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.హిందూ ధర్మ పరిరక్షణ కోసం పరశురాం పరివార్ హిందూ సంస్థ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో మహిళా సభ్యులు ఇందుప్రియ, లక్ష్మి, సౌందర్య, శిరీష, కరిష్మా, వరలక్ష్మి, మాధవి, స్పందన, తనూజ, వినీల, భూలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేకు రైతులు సహకరించాలి

- **సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే సర్వే**
- **జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి**

**తాండూర్, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం భూ భారతి భూ రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, జిల్లా భూ సర్వే ఏడీ మధుసూదన్ తెలిపారు. రైతుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ప్రభుత్వం ఉచితంగా భూ సర్వే నిర్వహిస్తోందని పేర్కొన్నారు.
తాండూర్ మండలం చిట్టిఘనపూర్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ విజయ్‌కుమార్ పటేల్ అధ్యక్షతన రైతులకు భూ రీ సర్వే, భూ భారతి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటాచారి, మధుసూదన్ మాట్లాడుతూ.. గ్రామ పరిధిలో మొత్తం 816 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో 52 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.
రైతులందరూ సహకరిస్తే డిజిటల్ రోవర్ విధానంలో ఖచ్చితమైన సర్వే నిర్వహిస్తామని తెలిపారు. తొలుత గ్రామ సరిహద్దులను సర్వే చేసి, అనంతరం ఆయా సర్వే నంబర్లకు సంబంధించిన రైతులకు ఫారం19 నోటీసులు అందజేస్తామని చెప్పారు. చాటింపు ద్వారా రైతులకు సమాచారం ఇచ్చిన అనంతరం భూ రీ సర్వే చేపడతామన్నారు.
గ్రామంలోని ప్రతి సర్వే నంబర్‌ను పరిశీలించి సర్వే పూర్తిచేసిన అనంతరం సంబంధిత రైతులకు డిజిటల్ పాస్‌బుక్‌లు అందజేస్తామని అధికారులు తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి ప్రత్యేక యూనిక్ కోడ్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. భూ రీ సర్వే వల్ల భూ యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రికార్డులు పక్కాగా ఉంటాయని పేర్కొన్నారు.
రైతులంతా భూ రీ సర్వేకు సహకరిస్తే ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రభుత్వమే సర్వే నిర్వహించి, అర్హులైన భూ యజమానులకు పట్టా పుస్తకాలు అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, ఆర్ఐ వెంకటరమణారెడ్డి, జీపీఓ రామచందర్, పంచాయతీ కార్యదర్శి అమరేశ్వరి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్దే శ్రీనివాస్, కరణ్‌కోట్ సర్పంచ్ రాజ్‌కుమార్, నాయకులు నాగప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి

- **కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ**

**నంద్యాల, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. పట్టణంలో రోజ్ రూరల్ డెవలప్‌మెంట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్ అధ్యక్షురాలు ఎస్. జిలానీబీ, రెయిన్బో ఇన్‌స్టిట్యూట్ కరస్పాండెంట్ శేషుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 45 రోజుల ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ శుక్రవారం ముగిసింది.
శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ, యువకులకు సింగిల్ విండో చైర్మన్ ఏ. షహబుద్దీన్, మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు సర్టిఫికెట్లు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్, టైలరింగ్ వంటి నైపుణ్యాలకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని సొంతంగా జాబ్‌వర్క్ చేపట్టి జీవనోపాధి పొందవచ్చన్నారు. స్వయం ఉపాధి శిక్షణ ద్వారా యువత ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబాలకు అండగా నిలవవచ్చని పేర్కొన్నారు.
దాదాపు ఎనిమిదేళ్లుగా ఉచితంగా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. యువతకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.
కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బరాజు, మోహన్‌చౌదరి, పర్వీన్, ఆశాభి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ, యువకులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# అజాగ్రత్తతోనే అగ్నిప్రమాదాలు

- **నూనె, సిలిండర్, విద్యుత్ ప్రమాదాలపై అవగాహన**
- **మంటలు చెలరేగితే అప్రమత్తతే రక్షణ**

**వనపర్తి, సెప్టెంబర్ 11( ప్రజా క్షేత్రం ):**

అగ్నిప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ సిబ్బంది సూచించారు. శుక్రవారం వనపర్తిలో నిర్వహించిన అగ్నిప్రమాద నివారణ అవగాహన కార్యక్రమంలో నూనె, వంటగ్యాస్ సిలిండర్లు, విద్యుత్ కారణంగా సంభవించే ప్రమాదాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన తక్షణ చర్యలను వివరించారు.
వంట చేసేటప్పుడు నూనెను అధికంగా వేడి చేయడం, పొయ్యిపై నూనెను ఉంచి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మంటలు చెలరేగే అవకాశం ఉందని తెలిపారు. నూనెకు మంటలు అంటుకున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు పోయరాదని సూచించారు. నీరు పోస్తే మంటలు మరింత వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంటుందని వివరించారు. పొయ్యిని వెంటనే నిలిపివేసి, మంటలకు గాలి అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**సిలిండర్ లీకేజీపై అప్రమత్తత**

వంటగ్యాస్ సిలిండర్ల వినియోగంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. సిలిండర్ నుంచి వాయువు లీకవుతున్నట్లు గుర్తించినప్పుడు విద్యుత్ దీపాలు, స్విచ్‌లు ఆన్ చేయకూడదని, మంటలు వెలిగించరాదని సూచించారు. తలుపులు, కిటికీలు తెరిచి గాలి ప్రసరణకు అవకాశం కల్పించాలని తెలిపారు. లీకేజీ తీవ్రంగా ఉంటే వెంటనే పరిసర ప్రాంతాలను ఖాళీ చేసి సంబంధిత అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

**విద్యుత్ పరికరాలతో జాగ్రత్త**

దెబ్బతిన్న విద్యుత్ తీగలు, పరికరాలను వినియోగించడం వల్ల షార్ట్‌సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఒకే విద్యుత్ బోర్డుకు అధిక పరికరాలను అనుసంధానం చేయకూడదని సూచించారు. విద్యుత్ పరికరాల వద్ద నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయాలు, వాణిజ్య సంస్థల్లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.
అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, పరిసరాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మంటలను అదుపు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో ప్రమాద ప్రాంతానికి దూరంగా వెళ్లి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఇన్‌చార్జి అగ్నిమాపక అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, అగ్నిమాపక ప్రధాన సిబ్బంది ఎం.డి. గౌస్‌పాషా, అగ్నిమాపక సిబ్బంది ఎం. మల్లేష్, ఉదయ్‌కుమార్, అశోక్‌రెడ్డి, గృహరక్షక దళ వాహనచోదకుడు కె. జైపాల్‌రెడ్డి, వనపర్తి జిల్లా నిర్వహణ విభాగం, రోడ్డు రవాణా సంస్థ, పెట్రోల్ బంకు సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్నాథ్ పల్లి సబ్ సెంటర్లో పోషకాహార వారోత్సవాలు.

**వలిగొండ,సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గుర్నాథ్ పల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ తోట అలివేలు మంగమ్మ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ ఆవుల నరసింహ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషణ కలిగినటు వంటి ఆహార పదార్థాలు ఆకు కూరలు పాలు గుడ్లు బెల్లం పల్లీలు నువ్వులు మునగ ఆకు మొదలగు ఆహార పదార్థాలు రోజువారి తినే ఆహారంలో తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతుల ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ జక్క రఘు, నకరికంటి గీత, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, ఆశ కార్యకర్త కేతం సౌజన్య, గర్భవతులు బాలింతలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కుంకుమార్చన కార్యక్రమం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 (ప్రజా క్షేత్రం):-** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీరామకృష్ణ దేవాలయంలో కుంకుమార్చన కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులచే కుంకుమ అర్చన కార్యక్రమం వేద పండితులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి పంతులు వేద మంత్రోచ్చరణలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,పాల్గొని మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం కొరకు కుంకుమార్చన నిర్వహించిన ప్రతి భక్తురాలకి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అదే విధంగా చౌటుప్పల మున్సిపల్ ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,అన్నదాన పోషకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# మహేశ్వరం బిజెపి చలో కలెక్టరేట్ మహాపాదయాత్ర

**మహేశ్వరం సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని 20 గ్రామ పంచాయతీలకు రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు నిలిపివేశారని రోడ్లో డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మహేశ్వరం బీజేపీ మండల్ అధ్యక్షులు యదేశ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ మహా పాదయాత్ర బిజెపి నాయకులు నిర్వహించారు.... ఈ పాదయాత్ర మహేశ్వరం బీరప్ప ఆలయం నుండి కొంగరకలాన్ కలెక్టరేట్ వరకు మహాపాదయాత్ర కొనసాగించారు...మహా పాదయాత్రకు సంఘీభావంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర మీడియా కన్వీనర్ తుళ్ళ వీరేందర్ గౌడ్, మహేశ్వర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సంఘీభావం తెలిపారు... ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస్థాయిలో గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రోడ్లు డ్రైనేజీలు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రోడ్ల మరమ్మతుకు నోచుకోలేని మహేశ్వరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు... కనీస అవసరాలకు కూడా నిధులు లేకుండా గ్రామపంచాయతీలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు... స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతకానితనంతో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలు కొంటూ పడ్డాయని ముఖ్యంగా తుమ్మలూరు నుండి బెంగళూరు వరకు 100 ఫీట్ రోడ్డు నత్త నడకన నడుస్తుందని భజమెత్తారు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి... అనంతరం మహేశ్వరం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పనులు ఎక్కడా జరగడం అభివృద్ధి చేయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అందేల శ్రీరాములు పేర్కొన్నారు... గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర నిధులు మంజూరు అవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నిధులు మంజూరు కావడం లేదని ఎక్కడికి అక్కడ అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాల్సిన రోజులు దగ్గరలో ఉన్నాయని అందేల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి... బిజెపి రాష్ట్ర నాయకులు రంగారెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తుళ్ళ వీరేందర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మీడియా కన్వీనర్,





# పని చేసింది నవీన్.. పేమెంట్ మమత పేరుతోనా?

- **పని చేసింది ఒకరు...పేమెంట్ ఇచ్చింది మరొకరికి**
- **గొట్లపల్లి గ్రామపంచాయతీలో రూ.29,916 చెల్లింపుపై వివాదం**
- **ఒకే బిల్లుకు రెండు నోట్‌ఫైళ్లు ఎందుకు?**
- **నోట్‌ఫైల్ లలో తేడాలెందుకు?**
- **తాను చేసిన వీధిదీపాల పనికి బదులుగా మరో వ్యక్తి పేరుతో పేమెంట్ చేశారని గొట్లపల్లి గ్రామస్థుడు బంగారు నవీన్ ఆరోపణ**
- **ఆర్టీఐ ద్వారా వచ్చిన నోట్‌ఫైల్, గ్రామస్వరాజ్‌లోని నోట్‌ఫైల్ వేర్వేరుగా ఉన్నాయంటూ ఆవేదన**
- **గొట్లపల్లి పంచాయతీలో చెల్లింపుల గందరగోళం**

**పెద్దేముల్, సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం)**

గ్రామపంచాయతీలో తీర్మానం తీసుకొని,అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేసినప్పటికీ తనకు రావాల్సిన బిల్లును చెల్లించకుండా మరో వ్యక్తి పేరుతో చెల్లింపు చేశారని గొట్లపల్లి గ్రామానికి చెందిన బంగారు నవీన్ ఆరోపించారు.తనకు రావాల్సిన రూ.29,916 రూపాయలను గతంలో గొట్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రాజు భార్య నర్ల మమత పేరుతో చెల్లించారని ఆయన పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మీడియా ఎదుట తన గోడును వెల్లడించారు.

**తీర్మానంతో వీధిదీపాల ఏర్పాటు**

గొట్లపల్లి గ్రామానికి చెందిన బంగారు నవీన్ తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేసేందుకు 2025 ఫిబ్రవరి 12న గ్రామపంచాయతీ తీర్మానం చేసినట్లు తెలిపారు.ఆ తీర్మానం మేరకు స్పెషల్ ఆఫీసర్ పాలనలో తాను వీధిదీపాల ఏర్పాటు పనులు చేపట్టి 2025 ఫిబ్రవరి 20 నాటికి పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.పనులు పూర్తయిన అనంతరం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వినోద్‌కుమార్ ద్వారా 2025 జూన్ 20న ఎంబీ రికార్డు నమోదు చేసినట్లు నవీన్ తెలిపారు.మొత్తం పనికి జీఎస్టీతో కలిపి సుమారు రూ.36 వేల బిల్లు నమోదు కాగా, జీఎస్టీ రూ.5,598 మినహాయించిన తర్వాత తనకు రూ.29,916 చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు.

**'డబ్బులు లేవు'.. కానీ చెల్లింపు జరిగినట్లు యాప్‌లో**

తన బిల్లు చెల్లింపు కోసం పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు సంప్రదించగా గ్రామపంచాయతీలో నిధులు లేవని,పేమెంట్ కాలేదని సమాధానం ఇచ్చారని నవీన్ తెలిపారు.దీంతో కొంతకాలం వేచి చూసిన అనంతరం 'మేరీ పంచాయతీ' యాప్‌లో తన పనికి సంబంధించిన చెల్లింపు వివరాలను పరిశీలించగా,రూ.29,916లను తనకు బదులుగా నర్ల మమత పేరుతో చెల్లించినట్లు కనిపించిందని ఆరోపించారు.తాను ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి పరమేష్ దృష్టికి తీసుకెళ్లగా,అనంతరం తనకు కూడా చెల్లింపు చేస్తామని చెప్పారని నవీన్ తెలిపారు.ఇందులో భాగంగా తాను రూ.20 వేలు, ఉపసర్పంచ్ బంటు చంద్రప్ప రూ.10 వేలు కలిపి మొత్తం రూ.30 వేలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు చెల్లింపు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్టీఐతో ఫిర్యాదు.. విచారణపై మరో ప్రశ్న**

తనకు రావాల్సిన బిల్లును ఇతరుల పేరుతో చెల్లించారనే ఆరోపణలపై 2026 జూలై 31న సమాచార హక్కు చట్టం2005 కింద పెద్దేముల్ ఎంపీడీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నవీన్ తెలిపారు.దీనిపై ఆగస్టు 12న ఎంపీఓ రతన్‌సింగ్ గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారని చెప్పారు.అయితే విచారణకు సంబంధించి తనకు ముందస్తు సమాచారం లేదా నోటీసు ఇవ్వలేదని, దీంతో తాను విచారణ సమయంలో అక్కడ అందుబాటులో లేకపోయానని నవీన్ ఆరోపించారు. అదే రోజున విచారణ పూర్తిచేశారని తెలిపారు.

విచారణలో ఎవరెవరు పాల్గొన్నారు? ఎవరికి నోటీసులు ఇచ్చారు? ఎవరిని విచారించారు? ఎవరి స్టేట్‌మెంట్లు నమోదు చేశారు? ఎవరు విచారణకు హాజరయ్యారు అనే వివరాలను తెలుసుకునేందుకు మళ్లీ ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినట్లు నవీన్ తెలిపారు.

**రెండు నోట్‌ఫైళ్లు.. అసలు ఏది?**

ఈ వ్యవహారంలో మరో అంశం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని నవీన్ పేర్కొన్నారు.ఈ గ్రామ్ స్వరాజ్ యాప్‌లో గ్రామపంచాయతీ నుంచి అప్‌లోడ్ చేసిన నోట్‌ఫైల్‌ను పరిశీలించగా ఒక విధంగా ఉండగా, ఆర్టీఐ ద్వారా తనకు అందించిన నోట్‌ఫైల్ మరో విధంగా ఉందని ఆరోపించారు.ఆర్టీఐ ద్వారా అందిన నోట్‌ఫైల్‌లో రూ.29,916ల చెల్లింపుకు సంబంధించి తన పేరుతో బిల్లు ఉండటంతో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలు ఉన్నట్లు తెలిపారు.అదే సమయంలో గ్రామస్వరాజ్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన నోట్‌ఫైల్‌లో తన పేరు కనిపించలేదని పేర్కొన్నారు.ఒకే చెల్లింపునకు సంబంధించి రెండు వేర్వేరు నోట్‌ఫైళ్లు ఎలా ఉండగలవని ఆయన ప్రశ్నించారు.యాప్‌లో అప్‌లోడ్ చేసిన నోట్‌ఫైల్‌లో తన పేరు లేకపోవడంపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.

**'చేసిన పనికి బిల్లు నాకే రావాలి'**

గ్రామపంచాయతీ తీర్మానం మేరకు తానే వీధిదీపాల పనులు చేపట్టానని, పనులు పూర్తిచేసిన తర్వాత ఎంబీ రికార్డు కూడా నమోదు చేశారని నవీన్ తెలిపారు.అలాంటప్పుడు తనకు రావాల్సిన రూ.29,916లను మరో వ్యక్తి పేరుతో చెల్లించడం ఎలా జరిగిందో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆర్టీఐ ద్వారా కోరిన సమాచారంలో వాస్తవాలకు భిన్నంగా లేదా అనుమానాలకు తావిచ్చే పత్రాలు అందించినట్లయితే దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

గొట్లపల్లి గ్రామపంచాయతీలో తన బిల్లు చెల్లింపు విషయంలో జరిగిన పరిణామాలపై సమగ్ర శాఖాపరమైన విచారణ చేపట్టాలని నవీన్ కోరారు. తనకు రావాల్సిన మొత్తాన్ని నిబంధనల ప్రకారం తనకు చెల్లించాలని, చెల్లింపు ప్రక్రియలో తప్పిదం లేదా అక్రమం జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే సమాచార హక్కు చట్టం కింద తాను కోరిన సమాచారంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బంగారు నవీన్ డిమాండ్ చేశారు.





**పెద్దేముల్ మండల ఎంపీఓ రతన్ సింగ్ వివరణ**

గొట్లపల్లి గ్రామ పంచాయతీలో తాను చేసిన పనికి రావలసిన బిల్ పేమెంట్ విషయంలో గందరగోళం జరిగిందని గొట్లపల్లి గ్రామస్థుడు బంగారు నవీన్ ఆర్టీఐ ద్వారా ఫిర్యాదు చేశారు.ఎంపీడీవో ఆదేశాల మేరకు గొట్లపల్లి గ్రామపంచాయతీలో తాను విచారణ చేపట్టి గ్రామపంచాయతీ రికార్డ్స్, ఎంబి రికార్డు, నోట్ ఫైల్, గ్రామ పంచాయతీ తీర్మానం అన్ని పరిశీలించి సర్పంచ్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు.సర్పంచ్ జవాబు ఇస్తూ గొట్లపల్లి గ్రామస్తుడు అయిన బంగారు నవీన్ కు వీధి దీపాలకు సంబంధించి బిల్ గ్రామపంచాయతీ నుండి ఇవ్వాల్సి ఉందని తనకు తెలిపారని అన్నారు.నోట్ ఫైల్ లో సర్పంచ్,ఉపసర్పంచ్, సెక్రటరీ సంతకాలతో పాటు గ్రామ పంచాయతీలో పనులు చేసిన బంగారు నవీన్ పేరు కూడా ఉందని గమనించి అన్ని పరిశీలించి విచారణ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కాకపోతే గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం పని చేసింది ఒకరైతే వేరే ఇంకొకరి పేరు మీద వీధి దీపాలకు సంబంధించి పేమెంట్ కావడం జరిగిందని, ఇది ముమ్మాటికి పంచాయతీ కార్యదర్శి పరమేష్ నిర్లక్ష్యంతో తప్పు జరిగిందని భావించి అందుకు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న పంచాయతీ కార్యదర్శి పరమేష్‌కు మెమో కూడా జారీ చేయడం జరిగిందని ఎంపీఓ రతన్ సింగ్ వివరణలో తెలిపారు. తదుపరి విచారణ పూర్తి చేసి నివేదికను మండల ఎంపీడీవోకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- **మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
- **డీజేలకు అనుమతి లేదు..**
- **రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వద్దు**
- **సామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరుపుకోవాలి**
- **ఎస్పీ సునితారెడ్డి**

**వనపర్తి, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం ):**

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, అన్ని మతాల ప్రజల సహకారంతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ సునితారెడ్డి సూచించారు.

గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ మతాల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అదే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను సోదరభావంతో నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీసులు అవసరమైన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేసి, నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

గణేష్ మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీసు శాఖకు చెందిన పోలీసు ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను నమోదు చేసుకుని అనుమతి పొందాలని ఎస్పీ సూచించారు. దరఖాస్తు అనంతరం సంబంధిత పోలీసు అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.

**డీజేలకు నో..**

మండపాల వద్ద అధిక శబ్దం వచ్చే డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని సూచించారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని తెలిపారు.



**సోషల్ మీడియా పోస్టులపై నిఘా**

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ కోరారు. ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా చిన్న సంఘటన జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**నిర్వాహకులకు పోలీసుల సూచనలు**

మండపాల వద్ద 24 గంటలు కనీసం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి మండపాల వద్దకు రాకుండా చూడాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా పాయింట్ పుస్తకం నిర్వహించాలని సూచించారు.

మత పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. జిల్లాలో మత సామరస్యాన్ని కాపాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ శాఖలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి సీఐ సుగంధరత్నం, కొత్తకోట సీఐ రమేష్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ మతాల పెద్దలు, రాజకీయ నాయకులు, యువకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలు.. పెరుగుతున్న రైతుల కష్టాలుకర్రెడ్ల నరేందర్ రెడ్డి

**మహేశ్వరం సెప్టెంబర్. 11 (ప్రజాక్షేత్రం):** ఎండిపోతున్న పంటలను చూసి రైతుల గుండెల్లో ఆవేదన,వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కర్రెడ్ల నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని,అయితే వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతుల పరిస్థితి అయోమయంలో ఉందని ప్రభుత్వం వెంటనే గుర్తించి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు నిజంగా వారి జీవితాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, కేవలం ఉచిత పథకాలపై ఆధారపడే పరిస్థితి రాకుండా ప్రజలకు ఉపాధి, రైతులకు సాగుకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చిన ఫసల్ బీమా యోజనను సమర్థవంతంగా అమలు చేసి ఉంటే పంట నష్ట సమయంలో రైతులకు ఆర్థిక భరోసా లభించేదని కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఆవేదనను అర్థం చేసుకుని, పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఉగ్రవాదం ప్రపంచానికే పెను ముప్పు: లక్ష్మారెడ్డి

- **వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో చనిపోయిన వారికి నివాళి**
- **25ఏళ్ల క్రితం అల్ ఖైదా మరణహోమాన్ని గుర్తు చేసుకున్న కేఎల్ఆర్**


**మహేశ్వరం సెప్టెంబర్.11 (ప్రజాక్షేత్రం)**

ప్రపంచానికి భవిష్యత్ లోనూ ఉగ్రవాదం పెనుముప్పేనని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

25 ఏళ్ల క్రితం సెప్టెంబర్ 11న 19 మంది అల్ ఖైదా ఉగ్రవాదులు వాషింగ్టన్ లో 2,977 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని... ప్రపంచం ఎప్పటికీ ఈ మరణహోమాన్ని మరచిపోదని కేఎల్ఆర్. గుర్తు చేశారు.

వరల్డ్ ట్రేడ్ సెంటర్ పై ఒసామా బిన్ లాడెన్ కుట్రలో భాగంగా 4 విమానాలను హైజాక్ చేసి దాడికి పాల్పడ్డారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఇండియాపై పాక్ ఐఎస్ఐ తీవ్రవాదుల గురి —రత్ లోనూ ముష్కర మూలాలను పూర్తిగా తుడిచి పెట్టాలని కేంద్రాన్ని కోరారు. ముంబై వరుస పేలుళ్లు, పార్లమెంట్ పై దాడి, అక్షరదామ్ ఆలయం, ఢిల్లీ పేలుళ్లు, హైదరాబాద్



(గోకుల్ చాట్, లుంబినీపార్క్, దిల్ సుఖ్ నగర్), ఉరీ ఆర్మీ క్యాంప్, పుల్వామాలో జవాన్లపై ఆత్మాహుతిదాడి, పహల్గాం ఊచకోత ఇలా ఎన్నో దాడులు చేసి సామాన్య ప్రజలను చంపారని కిచ్చెన్నగారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రపంచ దేశాలన్నీ ఆర్థికపరమైన దౌత్యసంబంధాలతో ముందుకెళ్తున్న తరుణంలో తీవ్రవాదం పెను ప్రమాదంగా మారిందని కెఎల్ఆర్. అన్నారు.

అన్ని దేశాలను కలిసి కట్టుగా ఉగ్రవాదంపై పోరాటం చేస్తేనే అన్ని దేశాలకు పౌర సమాజానికి మంచిదని సూచించారు. సైబర్, ఏఐ ద్వారా యువతను మభ్యపెట్టి తీవ్రవాదం వైపు మలిపే ప్రమాదం ఉందని కేంద్ర నిఘా వర్గాలు వీటిపై ఎక్కువ దృష్టి సారించాలని. కేఎల్ఆర్. సూచించారు.



## * పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

- ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన
- మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్
- వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించాలి

**వనపర్తి, సెప్టెంబరు 11 (ప్రజా క్షేత్రం ):**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ వనపర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్ స్వయంగా ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాధవి రమేష్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణానికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలకు దూరంగా ఉండి మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు.

పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పురపాలక సంఘం మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని పూజించి, నిమజ్జనం అనంతరం పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పండుగను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జి. మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ బి. నిరంజన్, మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు ప్రాయోగిక అవగాహన!

- నారాయణపేట జిల్లాలో కోడంగల్ రైతుల ఎక్స్‌పోజర్ విజిట్
- ఫలదీకరణ దశలోని తోటల పరిశీలన.. సాగు పద్ధతులపై ప్రత్యక్ష అవగాహన



**వికారాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11(ప్రజాక్షేత్రం)**

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ కోడంగల్ నియోజకవర్గానికి చెందిన రైతులకు ప్రాయోగిక అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లాలో ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించారు. రైతులు ఆయిల్‌పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి, పంట సాగు, నిర్వహణ, ఫలదీకరణ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు.

ఈ అవగాహన పర్యటనలో భాగంగా ఫలదీకరణ దశలో ఉన్న ఆయిల్‌పామ్ తోటలను రైతులు పరిశీలించారు. తోటల సంరక్షణ, పంట నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బందితో రైతులు నేరుగా మాట్లాడి, సాగులో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను తెలుసుకున్నారు.

**తోటల నిర్వహణపై ప్రత్యక్ష పాఠాలు**

ఆయిల్‌పామ్ పంటలో ఫలదీకరణ దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలో తోటలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. పంటకు అవసరమైన నిర్వహణ చర్యలు, తోటల సంరక్షణ విధానాలు, దీర్ఘకాలికంగా అధిక ఉత్పాదకత సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

రైతులు కేవలం అధికారుల సూచనలు వినడమే కాకుండా ప్రత్యక్షంగా ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించడం, అక్కడి పరిస్థితులను గమనించడం, సాగుదారులు మరియు సిబ్బందితో చర్చించడం ద్వారా పంటపై మరింత స్పష్టమైన అవగాహన పొందారు.

**దీర్ఘకాలిక పంటగా ఆయిల్‌పామ్‌పై అవగాహన**

ఆయిల్‌పామ్ సాగు ద్వారా కలిగే ప్రయోజనాలు, పంటను దీర్ఘకాలికంగా సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం, తోటల సంరక్షణలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, క్షేత్రస్థాయి అనుభవాల ఆధారంగా పలు అంశాలను వివరించారు.

ఈ పర్యటనలో కోడంగల్ నియోజకవర్గానికి చెందిన రైతులు ఉత్సాహంగా పాల్గొని, ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తిని వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా అభివృద్ధి చెందిన తోటలను పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో తమ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టేందుకు అవసరమైన ప్రాథమిక అవగాహన పొందినట్లు తెలిపారు.

**రైతులకు క్షేత్రస్థాయి అవగాహనే లక్ష్యం**

రైతులకు పుస్తకాలు, సమావేశాల ద్వారా సమాచారం అందించడంతో పాటు, విజయవంతంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను ప్రత్యక్షంగా చూపించడం ద్వారా శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగు, తోటల నిర్వహణ, పంట ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.





## పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌ను పరిశీ-లించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నంద్యాల, సెప్టెంబరు 11 (ప్రజాక్షేత్రం):**

నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండల పరిధిలో ఉన్న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య శుక్రవారం పరిశీలించారు. రెగ్యులేటర్‌లోని 9వ గేటుకు సంబంధించిన రోప్ తెగిపోవడంతో అక్కడి పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ వంటి కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల్లో పరికరాల నిర్వహణ, మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 2019 నుంచి 2024 వరకు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ, మెయింటెనెన్స్ చర్యలు చేపట్టకపోవడం వల్లే ప్రస్తుతం ఇలాంటి సమస్యలు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించడంలో పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సాంకేతిక లోపాల కారణంగా నీటి విడుదలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 9వ గేటు రోప్ తెగిపోయిన ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని, అవసరమైన మరమ్మతులను మూడు రోజుల్లోగా పూర్తి చేసి రెగ్యులేటర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి వనరుల పరిరక్షణ, ప్రాజెక్టుల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు.

కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శంషాబాద్ పొల్యూషన్ బోర్డ్ ఆధ్వర్యంలో 5000 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ:

- పర్యావరణన్నీ కాపాడే మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి
- జోనల్ కమిషనర్ కే.చంద్రకళ

**శంషాబాద్ సెప్టెంబర్11 (ప్రజాక్షేత్రం:**

పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ, వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో శంషాబాద్ జోనల్ కమిషనర్ కుమారి కె. చంద్రకళ, శంషాబాద్ సర్కిల్ 18 డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు సమక్షంలో నేడు పర్యావరణహిత గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు.

గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ, శంషాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రతినిధి శ్రీ నాగరాజ్ యాదవ్ సమన్వయంతో నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి మరియు ఇతర పర్యావరణహిత గణేష్ విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు పర్యావరణహిత విధానాలను పాటించాలని, పరిశుభ్రమైన మరియు పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.



పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రతినిధి శ్రీ నాగరాజ్ యాదవ్ను అధికారులు అభినందించారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకుందాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

## ఐరా హాస్పిటల్‌లో వైద్యంపై ఫిర్యాదుపై విచారణ

**శంకర్ పల్లి సెప్టెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ఐరా హాస్పిటల్‌లో వైద్యం వికటించిందంటూ వచ్చిన ఫిర్యాదుపై వైద్యాధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో, మెడికల్ ఆఫీసర్ గురువారం ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అంశాలపై విచారణ నిర్వహించారు. విచారణలో భాగంగా ఆసుపత్రికి సంబంధించిన రికార్డులు, బాధితుడి వైద్య వివరాలు, చికిత్సకు సంబంధించిన ఇతర అంశాలను అధికారులు పరిశీలించారు. విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగా నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత ఉన్నతాధికారికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



## మంగంపల్లి ఆలయాల అభివృద్ధికి రూ.కోటి

- సొంత ఊరుపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక శ్రద్ధ..
- ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామస్థుల కృతజ్ఞతలు

వనపర్తి, సెప్టెంబర్ 11 (ప్రజా క్షేత్రం) :

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సొంత గ్రామమైన మంగంపల్లిలోని ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది.

ఎస్‌డీఎఫ్ 2026-27 కింద ప్లానింగ్ (VI) శాఖ ద్వారా రూ.100 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈ నెల 10న జీవోఆర్‌టీ నంబర్ 203 జారీ చేసింది. దీంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

రాజకీయ ప్రస్థానానికి మంగంపల్లి వేదిక

మంగంపల్లి గ్రామం నుంచే మేఘారెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గ్రామస్థులు పేర్కొన్నారు.

గ్రామ ప్రజలతో మమేకమవుతూ, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ తొలి నుంచే పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. 2013-18 మధ్య అప్పటి ఉమ్మడి అల్వాల గ్రామ సర్పంచ్‌గా ఆయన సోదరుడు ప్రభాకర్‌రెడ్డి సతీమణి శ్రీలత సేవలందించారు. 2019-24 మధ్య మంగంపల్లి సర్పంచ్‌గా మేఘారెడ్డి సతీమణి శారదారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు నిర్వర్తించారు.

అదే సమయంలో మేఘారెడ్డి మంగంపల్లి, వీరాయపల్లి, చిన్నమందడి గ్రామాలకు ఎంపీటీసీగా ఎన్నికై, పెద్దమందడి మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మంగంపల్లి నుంచి ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్నప్పటికీ సొంత గ్రామంతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఆయన కొనసాగిస్తున్నారని గ్రామస్థులు అన్నారు.

ఆలయాలపై ప్రత్యేక అనుబంధం


మేఘారెడ్డి ఏదైనా మంచి కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు సొంత ఊరు లోని ఆంజనేయస్వామి, శివాలయాలలో పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. రాజకీయ ప్రస్థానంలో కీలక ఘట్టాల సమయంలోనూ ఆలయాలను దర్శించుకుని ఆశీస్సులు పొందేవారని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతోనే ప్రజల ఆశీస్సులు పొంది ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నారనే విశ్వాసం ఆయనలో ఉందన్నారు.

అభివృద్ధికి మరింత ఊతం

ఆలయాల అభివృద్ధికి రూ.కోటి మంజూరు కావడంతో మంగంపల్లిలో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభించనుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సొంత గ్రామాన్ని మరువకుండా అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న కృషికి ఇది మరో గుర్తింపని అన్నారు.

నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





Planning Department - Special Development Fund for Welfare and Development Activities (SDF) - 2026-27 – According administrative sanction for an amount of Rs.100.00 lakh, for taking up Certain Developmental works at Anjaneya Swamy & Shivalayam Temple in Mangampally village of Peddamandadi Mandal, Wanaparthy Assembly Constituency of Wanaparthy District - Orders – Issued.

PLANNING (VI) DEPARTMENT

G.O.Rt.No.203 Dated:10-09-2026

Read:

CMO Note No.99/OSD/CM/2026, Dt:07.09.2026, from the OSD to Hon'ble Chief Minister.

****

ORDER

In the reference read above, it is directed to sanction an amount of Rs.100.00 lakh, under Special Development Fund for Welfare and Development Activities (SDF), for taking up Certain Developmental works at Anjaneya Swamy & Shivalayam Temple in Mangampally village of Peddamandadi Mandal, Wanaparthy Assembly Constituency of Wanaparthy District.

2. Government, after careful examination, hereby accord administrative sanction Rs.100.00 lakh (Rupees Hundred lakh only), to the District Collector, Wanaparthy District under Special Development Fund for Welfare and Development Activities (SDF), 2026-27, for taking up Certain Developmental works at Anjaneya Swamy & Shivalayam Temple in Mangampally village of Peddamandadi Mandal, Wanaparthy Assembly Constituency of Wanaparthy.

3. The District Collector, Wanaparthy shall arrange to ground the works after receipt of the line estimates and technical sanctions not exceeding the amount sanctioned, duly approved by the competent authority. The District Collector shall also ensure that, the works now sanctioned were not taken up previously under any other scheme.

4. The sanctioned works shall be executed by the respective department strictly following the departmental guidelines in vogue, duly ensuring necessary quality control checks as per the departmental norms. The funds will be released depending on the progress of the works.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

## * శ్రీశైలంలో నీళ్లున్నా.. రైతులకు సాగునీరు ఏదీ?

- కేఎల్‌ఐ పంపులు 24 గంటలు నడపాలి
- అంతరాయం లేని విద్యుత్ ఇవ్వాలి
- రైతులపై కంటే ఫ్యూచర్ సిటీపై సీఎంకు శ్రద్ధ ఎక్కువ
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, సెప్టెంబర్ 11 (ప్రజాక్షేత్రం ):**

శ్రీశైలం జలాశయంలో సమృద్ధిగా నీళ్లున్నా ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కేఎల్‌ఐ పంపులను 24 గంటలు నడిపి రైతులకు సాగునీరు అందించాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రేవల్లి మండలం గౌరీదేవిపల్లి వద్ద కేఎల్‌ఐ స్టేజ్ 3 పంప్‌హౌస్‌ను మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం నీళ్లు లేవంటూ చెబుతోందన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ రోజుకు 10 నుంచి 12 టీఎంసీల నీటిని తరలించుకుపోతోందని ఆరోపించారు. ప్రస్తుతం శ్రీశైలంలో ఉన్న నీటిని సమర్థంగా వినియోగిస్తే యాసంగి పంటలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.

కేఎల్‌ఐ పంపులకు ప్రత్యేక విద్యుత్ లైన్ ఉన్నా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని విమర్శించారు. ముప్పైమూడు నెలలుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందన్నారు. రైతుల కంటే ఫ్యూచర్ సిటీ, ఇతర వ్యవహారాలపైనే ముఖ్యమంత్రికి ఎక్కువ శ్రద్ధ ఉందని విమర్శించారు.

ఆంధ్రకు నీళ్లు.. తెలంగాణకు ఎందుకు రావు?

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు తరలిపోతున్నా తెలంగాణ రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. మోటార్లకు విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పంటలు ఎండిపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నీళ్లు వచ్చినా ఎత్తిపోసుకోకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. వానాకాలం సాగుపై స్పష్టమైన ప్రణాళిక లేక రైతులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. రైతులకు నీళ్లు అందే వరకు అండగా ఉంటామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కేఎల్‌ఐ పంపులకు విద్యుత్ సరఫరా లేకపోవడం దారుణమన్నారు. కేఎల్‌ఐని తమకు అప్పగిస్తే సమర్థంగా నడిపిస్తామని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాపై సీఎంకు ప్రేమ ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పంపులు ఆపేస్తే పంప్‌హౌస్‌ల వద్దే టెంట్లు వేసుకుని ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రైతులు అధైర్యపడవద్దని, పంటలను కాపాడే వరకు అండగా ఉంటామని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. కేఎల్‌ఐ పంపులను నిరంతరాయంగా నడిపి, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394